క్లుప్తంగా

నెల్లికంటి సత్యంకు ఘన సన్మానం



మిర్యాలగూడ : నెల్లికంటి సత్యంను సన్మానిస్తున్న సీపీఐ నాయకులు

మిర్యాలగూడ : నల్లగొండ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో దామరచర్ల మండల పార్టీ కార్యదర్శి ధీరావత్ లింగానాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యంను గురువారం మండల నాయకులతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా లింగానాయక్ మాట్లాడుతూ.. పార్టీ నుంచి సత్యం ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికకావడం హర్షణీయమన్నారు. అదేవిధంగా సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడు మల్ల వెంకట్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పోలెపల్లి ఉదయ్‌కుమార్, ధీరావత్ శాంత, జమ్ముల కోటయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడు : ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యంను గురువారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నాయకులు, అభిమానులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రేపాక లక్ష్మీపతి, చేవూరి శంకరాచారి, మదార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య, యాదవ సంఘం మండల అధ్యక్షుడు జాల చినసత్తయ్య యాదవ్, మేడి వెంకన్న పాల్గొన్నారు.

రేషన్ బియ్యం దందా చేస్తే జైలుకే



రేషన్ దుకాణంలో తనిఖీ చేస్తున్న రఘునందన్

చింతపల్లి : గ్రామాల్లో రేషన్ బియ్యంతో ఎవరైనా దందా చేస్తే జైలుకు పంపడం ఖాయమని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ హెచ్చరించారు. గురువారం మండలంలోని కుర్మేడు, వింజమూరు గ్రామాల్లో చౌక దుకాణాలను, కిరాణాదుకాణాలను ఆకస్మికంగా ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. లబ్ధిదారుల వద్ద అధిక ధరకు బియ్యం కొని అత్యధిక ధరకు కొందరు వ్యక్తులు అమ్ముతున్నారని, వారు ఎంతటి వారైనా జైలుకు పంపిస్తామన్నారు.

టాలెంట్‌టెస్టులో విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

గుర్రంపోడు : శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన గణిత టాలెంట్‌టెస్ట్‌లో మండల కేంద్రంలోని గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో మొదటి, రెండో బహుమతి పొందినట్లు ఆ పాఠశాల చైర్మన్ రమేష్‌రెడ్డి గురువారం తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు బహుమతులు అందుకున్నట్లు తెలిపారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు అనిల్, విజయ్‌లు రాష్ట్రస్థాయిలో, సిద్ధిక్, రామ్, మణీష్‌రెడ్డి తదితరులు జిల్లా స్థాయిలో ప్రతిభ చూపారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

పెద్దవూర : మండలంలోని పులిచర్ల గ్రామానికి చెందిన నిరుపేద కాటేపల్లి సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి తల్లిదండ్రులు సైతం అనారోగ్యంతో బాధపడుతుండడంతో గ్రామానికి చెందిన సాధన యువజన సంఘం సభ్యుడు బిక్కుమల్ల సుధీర్ వృద్ధ దంపతులకు గురువారం నెలరోజులకు సరిపడా బియ్యం, పప్పు, చింతపండు, మంచినూనె, కూరగాయలు అందించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు బుడిగపాక సత్యనారాయణ, బొడ్డుపల్లి చిరంజీవి, కంభంపాటి కృష్ణ తదితరులు ఉన్నారు.

ఓయూలో ఆంక్షలు ఎత్తివేయాలి

కొండమల్లేపల్లి : ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆంక్షలు ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రమావత్ లక్ష్మణ్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమానికి కేంద్రబిందువుగా నిలిచిన ఉస్మానియా యూనివర్సిటీలో ఆంక్షలు విధించడం సరికాదన్నారు. ఆయన వెంట శివ, సన్ని, అరవింద్, వేణు, మహేష్, అనిల్, అజయ్ తదితరులున్నారు.

అమరుల త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ బిల్లు

మిర్యాలగూడ టౌన్ : 30ఏళ్ల పోరాటాల్లో అమరులైన మాదిగల త్యాగాల ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాశయ్య అన్నారు. గురువారం మండలంలోని గూడూరులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించి ఆయన మాట్లాడారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

• ఎమ్మెల్యే బాలునాయక్



పీకే మల్లేపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చింతపల్లి : గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. గురువారం మండలంలోని కిష్టరాయినపల్లి, పీకే మల్లేపల్లి, యం మల్లేపల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించనున్న సీసీరోడ్డు పనులకు, తక్కళ్లపల్లి నుంచి యం.మల్లేపల్లి వరకు రూ.4కోట్లతో నిర్మించనున్న బీటీరోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏరుకల వెంకటయ్యగౌడ్, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, మాజీ సర్పంచులు ముచ్చర్ల యాదగిరి, కాయితీ జితేందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ హరిలాల్ నాయక్, మాజీ వైస్ఎంపీపీ యాది గౌడ్, ముద్దం కృష్ణయ్య, గోవిందు రవి, శతఘ్ను రాజు, ఈరటి మల్లేష్, మాజీ ఎంపీటీసీలు తహసీల్దార్ రమాకాంత్ శర్మ, ఎంపీడీఓ సుజాత, పంచాయతీ రాజ్ ఏఈ వినయ్‌నాయక్, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవలో అత్యుత్తమంగా రాణించాలి

దేవరకొండ : చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించే ప్రజా ప్రతినిధులు ప్రజా సేవలో అత్యుత్తమంగా రాణించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆకాంక్షించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన నెల్లికంటి సత్యం గురువారం పట్టణానికి రావడంతో సీపీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభకు ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం నెల్లికంటి సత్యంను సత్కరించారు. కార్యక్రమంలో సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని విద్యాసాగర్‌రావు, ఉజ్జిని రత్నాకర్‌రావు, కురిమిద్దె శ్రీను, పల్లె నర్సింహ, దేవేందర్‌రెడ్డి, తదితరులున్నారు.



ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే

ప్రత్యేకంగా విద్యుత్ ఫీడర్లు ఏర్పాటు చేయాలి

• ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



విద్యుత్ అధికారులు, రైస్ మిల్లర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : మిర్యాలగూడ పట్టణంతో పాటు, మండలంలో పారిశ్రామిక రంగానికి, గృహ, వాణిజ్య అవసరాలకు ప్రత్యేకంగా విద్యుత్ ఫీడర్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జరిగిన విద్యుత్ అధికారుల, రైస్‌మిల్లర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బియ్యం పరిశ్రమల కోసం ప్రత్యేక విద్యుత్ లైన్ కోసం అసెంబ్లీలో చర్చించడంతో ప్రభుత్వం స్పందించిందని, దీంతో సమస్యను పరిష్కరించేందుకు విద్యుత్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశామన్నారు. మిర్యాలగూడ ప్రాంతంలో రైస్ మిల్లులు ఉండడంతో విద్యుత్ వినియోగం పెరిగిందని, ఇండస్ట్రీయల్ కోసం ప్రత్యేక విద్యుత్ ఫీడర్, వాణిజ్య, గృహ అసరాల కోసం మరో ఫీడర్ ఏర్పాటు చేయాలన్నారు. రాబోయే రోజుల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో టీజీఎస్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ భిక్షపతి, సూపరింటెండెంట్ ఇంజనీర్ ఐతగోని వెంకటేశ్వర్లు, డివిజన్ ఇంజనీర్ ఎం.శ్రీనివాసచారి, ఏడీఈ కె.రవికుమార్, రవినాయక్, ఏఈ రవీందర్‌రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మిర్యాలగూడ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి.వెంకటరమణచౌదరి, బండారు కుశలయ్య, ఉపాధ్యక్షుడు ఘంటా అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అత్యాధునిక పండ్లు, కూరగాయల మార్కెట్

మిర్యాలగూడ : పట్టణంలో అత్యాధునిక పండ్లు, కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఫ్లైఓవర్ అండర్‌గ్రౌండ్‌లో ఉన్న ఖాళీ స్థలాన్ని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, డీఎస్పీ రాజశేఖర్‌రాజు, తహసీల్దార్ హరిబాబు, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, ఎండీపీఓ శేషగిరిశర్మలతో కలిసి గురువారం పరిశీలించి మాట్లాడారు. ఈ స్థలంలో బైక్స్ పార్కింగ్, పండ్లు, కూరగాయల మార్కెట్‌ను ఏర్పాటు చేసి ప్రధాన రహదారిపై ఉన్న చిరు వ్యాపారులను ఈ మార్కెట్‌కు తరలించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఫ్లైఓవర్ కింద ఉన్న కొంత స్థలంలో డీసీఎంలు, బొలెరో, జేసీబీలు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. ఆయన వెంట ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం ఆశయ సాధనకు కృషిచేయాలి



మల్లు స్వరాజ్యం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

వేములపల్లి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి అన్నారు. మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైతాంగ సాయుధ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనపై మల్లు స్వరాజ్యం వీరోచిత పోరాటాలు చేసిందన్నారు. కార్యక్రమంలో రాగిరెడ్డి మంగారెడ్డి, పోలెబోయిన వరలక్ష్మి, పాల్వాయి రాంరెడ్డి, చల్లబొట్ల ప్రణీత్‌రెడ్డి, వడ్డెగాని సైదులు, మద్దిరాల సత్తిరెడ్డి, భిక్షం, వెంకన్న, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీని బలోపేతం చేయాలి

మిర్యాలగూడ టౌన్ : నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ కత్తుల కాన్షీరాం పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎన్ఎస్పీ అతిథిగృహంలో పార్టీ నాయకుడు పుట్టల దినేష్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బహుజనులు రాజ్యాధికారం దిశగా ఉద్యమించాలన్నారు. అనంతరం బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా పుట్టల దినేష్, నియోజకవర్గ అధ్యక్షుడిగా నాలి నాగరాజు, ఉపాధ్యక్షుడిగా ఎస్‌కె గాలీబ్‌లను నియమించి వారికి నియామక పత్రాలు అందజేశారు. సమావేశంలో నాయకులు కుందారపు రమేష్, మెండికత్తి వీరస్వామి, అనిల్, కృష్ణ, రమేష్, వెంకట్, తేజు, శ్రీను తదితరులున్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు ఉద్యమించాలి



మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా 2కె రన్ నిర్వహిస్తున్న డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనకు నేటి యువత ఉద్యమించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్ అన్నారు. భగత్‌సింగ్ స్మారక విద్యార్థి యువజనోత్సవాలలో భాగంగా గురువారం పట్టణంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి మాదకద్రవ్యాలు నిర్మూలనకు 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా వాటిని అధిగమించి చదువులో, సేవా కార్యక్రమాల్లో, క్రీడా రంగాల్లో ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు పతాని శ్రీను, జగన్, సైదా, వీరన్న, రమేష్, శివ, వంశీ, రాజు, మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు అందించి ఆదుకోవాలని ధర్నా



ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు

వేములపల్లి(మాడ్గులపల్లి) : వరదకాల్వ నుంచి సాగుకు నీరు అందించి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి అన్నారు. గురువారం మాడ్గులపల్లి మండల కేంద్రంలోని అద్దంకి- నార్కట్‌పల్లి రహదారిపై రైతులతో కలిసి ధర్నా నిర్వహించి ఆయన మాట్లాడారు. మాడ్గులపల్లి మండలంలోని కన్నెకల్, నారాయణపురం, దాచారం, మాడ్గులపల్లి, సీత్యాతండాతో పాటు పలు గ్రామాల రైతులు వరదకాల్వపై ఆధారపడి పంటలను సాగు చేస్తుండగా సాగునీరు అందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, దీంతో రైతులు ఆందోళనలో ఉన్నారని అన్నారు. అధికారులు స్పందించి సాగునీటిని విడుదల చేసి చివరి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నాలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లెంల శ్రీకర్, రైతు సంఘం మండల అధ్యక్షుడు దేవిరెడ్డి మల్లారెడ్డి, సీతారాంరెడ్డి, భూ పతిరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

శాసనమండలి చైర్మన్‌ను కలిసిన నాయకులు



శాసనమండలి చైర్మన్‌ను సన్మానించిన నాయకులు

దేవరకొండ : పట్టణానికి చెందిన యాదవ సంఘం నాయకులు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. వచ్చే నెల 4న దేవరకొండలో శ్రీబంగారు గండి మైసమ్మ తల్లి విగ్రహావిష్కరణ, యాదవ సంఘం భవనం ప్రారంభోత్సవానికి ఆయనను ఆహ్వానించారు. వారిలో సంఘం పట్టణ అధ్యక్షుడు నల్లగాసు విజయ్, మాజీ ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, నక్క వెంకటేష్ యాదవ్, శవ్వ వెంకటయ్య, రాములు, వెంకటేష్ ఉన్నారు.

'పది' విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం సేవా భారతి మిర్యాలగూడ ఆధ్వర్యంలో ఏఎస్ఆర్ ద్రోణ స్కూల్ యాజమాన్యం, చిలుకూరి బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు సురేష్ ఆత్మారామ్‌తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా పాఠశాలల్లో 240మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సేవా భారతి ప్రముఖ్ ప్రీతం రాజు, డాక్టర్ అంజయ్య, ద్రోణా స్కూల్ యాజమాని రామకృష్ణారెడ్డి, సతీష్‌రెడ్డి తదితరులున్నారు.



మిర్యాలగూడ టౌన్ : పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న సేవా భారతి సభ్యులు

గుర్రంపోడు : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్థానిక మణి ఆన్‌లైన్ సెంటర్ నిర్వాహకుడు వడ్లగొని మధుగౌడ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సంధ్యారాణి, గ్రామ యువకులు వడ్లగొని రాంబాబుగౌడ్, వడ్లగొని సైదులుగౌడ్, వడ్లగొని మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.



నాగార్జునసాగర్ : బీసీ గురుకుల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్

నాగార్జునసాగర్ : పట్టణంలోని బీసీ గురుకులం విద్యాలయంలో పదోతరగతి విద్యార్థులకు ప్రిన్సిపాల్ రాజశేఖర్ గురువారం పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. 130మంది విద్యార్థులు పరీక్ష ప్యాడ్లు, కంపాక్స్‌బాక్స్‌లు, పెన్నులు, పెన్సిల్లు తదితర సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఏటీపీ గాయత్రి ఉన్నారు.

విద్యార్థులకు అభినందన

మిర్యాలగూడ అర్బన్ : ఇస్కాన్ వారు జనవరిలో నిర్వహించిన భగవద్గీత వాల్యూ ఎడ్యుకేషన్ కాంటెస్ట్‌లో పట్టణానికి చెందిన ఆదిత్య పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి మొదటి, రెండో ర్యాంకులు సాధించినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ మారుతీ అమరేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ర్యాంకులు సాధించిన విద్యార్థినులు కె.నందిని, జి.అక్షయ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కట్టా అనిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

త్రిపురారం : మండలంలోని కంపాసాగర్ గ్రామ పరిధిలోని టీజీ మోడల్‌స్కూల్‌లో ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. చివరి రోజు సెకండ్ ఇయర్ పరీక్షకు 313మందికి గాను 09 మంది గైర్హాజరైనట్లు తెలిపారు.

కొండమల్లేపల్లి : ఈ నెల 5న ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు గురువారంతో ముగిశాయి. కొండమల్లేపల్లిలోని పరీక్ష కేంద్రాల వద్ద పరీక్షలు సజావుగా సాగినట్లు చీఫ్ సూపరింటెండెంట్లు శౌరి, సాయిలు తెలిపారు.

నాగార్జునసాగర్ : ఈ నెల 5న ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు గురువారంతో ముగిశాయి. నాగార్జునసాగర్‌లోని రెండు కేంద్రాలలో 690మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు నిర్వాహకులు తెలిపారు.

విద్యార్థులకు ఏకాగ్రత ఎంతో అవసరం

• దేవరకొండ ఏఎస్పీ మౌనిక

దేవరకొండ : విద్యార్థులకు ఏకాగ్రత ఎంతో అవసరమని దేవరకొండ ఏఎస్పీ మౌనిక అన్నారు. పట్టణానికి చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులకు గురువారం స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో యోగాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించేందుకు ప్రతిరోజూ యోగా సాధన చేయాలన్నారు. అందుకు గాను పాఠశాలల్లో సైతం ఇందుకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పదోతరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో యోగా ఎంతగానో దోహదపడుతుందన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరుకావాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ నర్సింహులు, ఎస్ఐలు సతీష్, కోటేష్, రామ్మూర్తి తదితరులున్నారు.



యోగాపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్పీ మౌనిక

వందశాతం వసూళ్లే లక్ష్యంగా ముందుకు

మిర్యాలగూడ టౌన్ : వందశాతం ఆస్తిపన్నుల వసూళ్లే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. గురువారం పట్టణంలో మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది, పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బందితో మొండి బకాయిదారుల దుకాణాలకు వెళ్లి తాళాలు వేసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. మున్సిపాలిటీలో వంద మంది వరకు మొండి బకాయిదారులు ఉన్నారని, వారికి ఇప్పటికే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెడ్ నోటీసులు ఇచ్చామని, రెడ్ నోటీసుకు కూడా చెల్లించకపోవడంతో పక్కా ప్రణాళికతో షాపులకు తాళాలు వేయడంతో పాటు వాటిని సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలో పెద్ద మొత్తంలో బకాయిలు ఉన్నా వారి కమర్షియల్ షాపులు, హోటళ్లు, డాక్టర్స్ కాలనీలో కొన్ని, లాడ్జీలు తదితర వాటికి సీజ్ చేయనున్నట్లు వెల్లడించారు. మున్సిపల్ కమిషనర్ వెంట ఆర్ఓ జ్ఞానేశ్వరీ, టీపీఎస్ అంజయ్య, ఆర్ఐలు సాంబయ్య, సాజీ, అబ్దుల్ సాహబాజ్, సిబ్బంది ఉన్నారు.



ఆస్తి పన్ను బకాయిలు చెల్లించని దుకాణాలను సీజ్ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యం



హాలియాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



పెద్దవూర : సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

హాలియా : కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమవుతుందని కాంగ్రెస్ అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లకై చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడంతో పాటు ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింపజేసినందుకు పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు యడవెల్లి రంజిత్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు యడవెల్లి రంజిత్, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పాండు నాయక్, జూపల్లి శ్రీనివాస్, చెరుపల్లి ముత్యాలు, నకిరేకంటి సైదులు, యడవెల్లి సోమశేఖర్, యడవెల్లి రాంబాబు, తదితరులు ఉన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

పెద్దవూర : అసెంబ్లీలో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదించడాన్ని హర్షిస్తూ గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పబ్బు యాదగిరిగౌడ్, ఏఎంసీ డైరెక్టర్ ఊరె వెంకన్న, నాయకులు పులిమాల కృష్ణారావు, కాటేపల్లి వెంకటయ్య, కోట లక్ష్మయ్య, కిలారి మురళీయాదవ్, ఊరె సైదయ్య, కోట అంజి, సైదులు, అంజిగౌడ్, మున్నా, ముని పాల్గొన్నారు.

త్రిపురారం : బీసీలకు 42శాతం రిజర్వేషన్‌తో పాటు ఎస్సీ వర్గీకరణ బిల్లులకు అసెంబ్లీలో ఆమోదం తెలపడంతో నిడమనూరు, త్రిపురారం మండల కేంద్రాలలో ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు గురువారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నిడమనూరు, త్రిపురారం మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీసీ బిల్లు దేశానికి మార్గదర్శకం

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలపడం సీఎం రేవంత్‌రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలిచారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణానాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ కాంసాని చంద్రశేఖర్‌యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డిల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి, పసుపులేటి కృష్ణ, బొమ్ము సాయి నాయుడు, రాములు, లాలు, జబ్బార్, నాగేష్, అచ్చు, అంజి, హరినాయక్, సర్దార్ పాల్గొన్నారు.

ఘనంగా గంధోత్సవం



గంధం తీసుకెళ్తున్న భక్తులు

డిండి : మండల కేంద్రంలోని శ్రీహజ్రత్ ఖాజా సయ్యద్ షా యూసుపొద్దీన్ దర్గా 76వ ఉర్సు ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బాబా షర్ఫొద్దీన్ ఇంటి వద్ద నుంచి గంధాన్ని స్థానిక మహబూబ్ సుహానీ దర్గా వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో ఊరేగింపుగా దర్గాకు చేరవేశారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలో పాల్గొన్న ముస్లింలకు ఇఫ్తార్ విందు, భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో దర్గా పీఠాధిపతులు శ్రీహజ్రత్ ఖాజా సయ్యద్ షా షర్ఫొద్దీన్, దర్గా కమిటీ సభ్యులు బల్మూరి సైదులు కర్ణాకర్‌రెడ్డి, బాబా షర్ఫొద్దీన్, చాంద్‌పాషా, నూకం నడిపిచంద్రయ్య, నారయ్య, చంద్రయ్య, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణులు హక్కులను సాధించుకోవాలి



పంచాంగం ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

మిర్యాలగూడ టౌన్ : బ్రాహ్మణులు సమష్టిగా ఉండి సంఘం బలోపేతంతో పాటు తమ హక్కులను సాధించుకోవాలని బ్రాహ్మణ వేదిక సంఘం జిల్లా అధ్యక్షుడు జి.లక్ష్మీనర్సయ్యశర్మ అన్నారు. గురువారం పట్టణంలోని శివాలయంలో అర్చక పురోహిత సమైక్య మిర్యాలగూడ శాఖ ఆధ్వర్యంలో జరిగిన విశ్వవసు సంవత్సర పంచాంగం ఆవిష్కరణలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బ్రహ్మణ అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్ జిల్లా అధ్యక్షుడు రాయప్రోలు మురళిమోహన్‌శర్మ, దూప, దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు పైడిమర్రి ప్రసాద్‌శర్మ, వినాయక సేవా సమితి అధ్యక్షుడు కాటేపల్లి లక్ష్మీనర్సింహమూర్తి, మిర్యాలగూడ ఆఫిషియల్ అండ్ ప్రొఫిషనల్ అధ్యక్షుడు బోయినపల్లి వెంకటరమణారావు, నియోజకవర్గ దూపదీప నైవేద్య అర్చక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్‌శర్మ, మిర్యాలగూడ పద్యనాటక కళాకారుల సమైక్య అధ్యక్షుడు పులి కృష్ణమూర్తి, కురుమేటి రాధాకృష్ణశర్మ, శివాలయం అర్చకులు ఉమాశర్మ, చరణ్ ఆచార్యులు, లక్ష్మీనారాయణశర్మ, పురోహితులు తదితరులున్నారు.